

# నవభూమి

## జిల్లా అనుబంధం

16 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


# నేడు ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం

- 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి
- గనిని లాంఛనంగా ప్రారంభించనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం గల అతి పెద్ద గని
- గని జీవితకాలం 38 ఏళ్ళు
- సింగరేణి సీఎండీ బలరామ్ వెల్లడి





**కొత్తగూడెం ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థ తన 13 దశాబ్దాల చరిత్ర లో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు తవ్వకాన్ని ప్రారంభించనుంది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ ను నేడు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వర్చువల్ గా ప్రారంభించనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని ఒక చరిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు.

**తొమ్మిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ:**

2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి, గనిలో తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. చివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ చూపుతూ అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని క లిసి విజ్ఞప్తులు చేశారు.అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపి గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. దీంతో చివరికి సింగరేణీయుల చిరకాల స్వప్నం సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది.

**నైనీ బొగ్గు బ్లాక్ విశేషాలు**

ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వితీయటానికి అవకాశం ఉంది.ఈ గని లో ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి 10 మిలియన్ టన్నులు అనగా కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది.

సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ఇదే అతి పెద్ద గని కానున్నది.

ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38 సంవత్సరాల పాటు ఈ గని నుండి బొగ్గు తవ్వి తీయనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం గల సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల ఓవర్ బర్డెన్ (పై మన్ను) తొలగిస్తుండగా ఈ గనిలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీస్తే సరిపోతుంది. కనుక ఈ గని సింగరేణికి లాభదాయకమైనదే అని భావిస్తున్నారు. ఈ గనిలో మేలైన జీ - 10 రకం నాణ్యమైన బొగ్గు లభిస్తోంది.

ఈ గనిలో, ఓవర్ బర్డెన్ తొలగించడానికి, బొగ్గు తవ్వకానికి , బొగ్గు రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్ట్ లను అప్పగించారు.ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ రైల్వేసైడింగ్ కు రవాణా చేసి ,అక్కడి నుండి వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. అయితే ఈ ప్రాంతంలోగల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2255 ఎకరాల భూమి సేకరించారు. దీనిలో 1935 ఎకరాల అటవీ భూమి, 320 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉంది.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కొత్తగూడెం ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** బామ్ సెఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక బస్టాండ్ సమీపంలో గల ప్రకృతి ఆశ్రమంలో సోమవారం రాత్రి బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలోవక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ మార్గం ప్రధానంగా నేటి యువతకు అనుసరణ నియమన్నారు. కొలువుల కోసం చూడకుండా, కొలువులను సృష్టించుకునే వైపు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకల్లో సింగరేణి జిఎం శనగ వెంకటేశ్వర్లు, ఏ జి ఎం గోనె శ్రీకాంత్, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, బామ్ సేఫ్ స్టేట్ క్యాడర్ సుగుణ రావు, ఆశ్రమ నిర్వాహకులు కే హెచ్ ప్రసాద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాజా సమ్మయ్య, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వెంకట్, ఉమెన్స్ కాలేజ్ లెక్చరర్ స్వరూప, ప్రాణదార ట్రస్ట్ చైర్మన్ సంతోష్ లు మాట్లాడగా, శంకర్, దయానందసాగర్, మొక్కలరాజశేఖర్, కమలారాని, శోభారాణి, పిడిఎస్యు నాయకులు సురేష్, రాజు, సాగర్, పాల్గొన్నారు





# 50 తునికాకుల కట్టకు రూ.5 ధర చెల్లించాలి

- కల్లాలలో ఇతర పనులకు గత మీద అదనంగా 25 శాతం పెంచి ఇవ్వాలి
- మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము

**దమ్మపేట-నవభూమి:** జిల్లాలో అటవీ ప్రాంతాల అంతటా తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని, 50 తునికాకుల కట్టకు ఐదు రూపాయలు ధర చెల్లించాలని, గత పెండింగ్లో ఉన్న బోనస్ లను వెంటనే కార్మికులకు ఇవ్వాలని,తుని కాకు కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని,కల్లాల్లో మంచినీరు, వైద్య సౌకర్యం కల్పించాలని,కల్లాల్లో జరిగే ఇతర పనులకు గతం మీద 25 శాతం అదనంగా రేట్లు పెంచి ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి, ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దానికి అనుబంధంగా గోదాములు నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మెమోరాండం ఇవ్వనైనది. ఈ సందర్భంగా ధర్నా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ ఈ సంవత్సరం వేసవి కాలంలో రాష్ట్రంలో జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని దొరకని వేసవి సమయంలో తునికాకు సేకరణ పనులను చేపట్టడం ద్వారా ఆదివాసీలు ఇతర పేదలు ఆరు లక్షల మందికి ఉపాధిని కల్పించడానికి మంచి అవకాశం ఉన్నదని తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో సహజమైన అటవీ ఆదాయ వనరు దీనికోసం ప్రభుత్వానికి ప్రత్యేకంగా పెట్టుబడి అవసరం ఉండదు ఇలాంటి సహజమైన ఆర్థిక వనరైనటువంటి తునికాకుని ప్రభుత్వం తునికాకు యూనిట్లను వేలం పాటల ద్వారా గాని ప్రభుత్వం నిర్వహించడం ద్వారా గాని మోడెం నరికించే పనులు సకాలంలో చేపడితే ఉత్పత్తి విస్తృతంగా వస్తుంది, ఆకు వేపుగా పెరుగుతుంది ఈ విధంగా ఉత్పత్తి అయిన ఆకును సకాలంలో సేకరించుటకు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలకు చేతినిండా పని లబిస్తుంది ఆదాయం వస్తుంది కానీ ప్రజా ప్రభుత్వాలుగా చెప్పుకునే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఈ పని చేయటం భారమైనది కాదు ఈ పనులు చేపట్టడం ద్వారా ఏజెన్సీలో లక్షలాదిమందికి ఉపాధి లభించడమే కాకుండా బయట ప్రాంతాల్లో ఉన్న బీడీ వర్కర్స్ ఏడు లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. తునికాకుపై వచ్చే లాభాలను ఆకు సేకరణ కార్మికులకు బోనస్ గా చెల్లిస్తామని గత ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో ప్రకటించింది కానీ అమలు మాత్రం సరిగ్గా జరగటం లేదు బాగా నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఇదుకు అనేక కొర్రీలు పెడుతున్నాయని అన్నారు. ఇవి ఆచరణకు సాధ్యం కానిది కూడా కాదు బోనస్ లు ఇస్తామని నిర్ణయించి బోనస్‌ను సంవత్సరాల తరబడి ఆకు సేకరణ కార్మికులకు 4 సంవత్సరాలుగా 18 కోట్ల రూపాయలు ఇవ్వకుండా తెలంగాణ ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు. వాస్తవానికి తునికాకు సేకరణ గతం కంటే చాలా కష్టమైన పనిగా మారింది పలు కారణాలతో ఆకు సరిగా లభించడం లేదు కొన్ని సమయాల్లో జంతు దాడులు,వడదెబ్బకు గురై చనిపోతున్నారు. ఇలాంటివారి యెడల ప్రభుత్వం శ్రద్ధ పెట్టి రక్షణ చర్యలు చేపట్టాలని, బీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 14 జిల్లాలలో 196 తునికాకు యూనిట్లు ఉన్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 29 యూనిట్లు నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది కానీ తునికాకు సీజన్ సక్రమంగా నడుపుటకు వేగవంతంగా చర్యలు చేపట్టడంలో కార్మికులకు ఆసక్తి కలిగించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ, మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ పాల్వంచ డివిజన్ అధ్యక్షులు కాక వెంకటేష్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు తెల్లం నాగేష్, తాటి సత్యం, చాప ముత్యాలరావు, కుంజ కాంతారావు, పాపారావు, సీతారాములు, జగదీష్, పోతురాజు, సోయం నాగేష్, లక్ష్మయ్య, పిఓడబ్ల్యు మండల కార్యదర్శి కోంద్రు లక్ష్మి, టియుసిఐ పాల్వంచ ఏరియా కమిటీ సభ్యులు కేసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

## కార్ లో సీట్ బెల్ట్ పెట్టుకోవాలి




**కొత్తగూడెం ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:**–రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నందున సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వాహనాలపై ప్రయాణం చేస్తున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని అలాగే ఫోర్ వీలర్ లో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ తప్పక ధరించాలని తద్వారా ప్రయాణిస్తున్నప్పుడు ఏవైనా విపత్తులు సంభవించినట్లయితే ప్రాణాపాయం జరగకుండా ఉంటుందని, అలాగే ఉద్యోగస్తులు విధులకు హాజరవుతున్నప్పుడు మస్టర్ సమయం కంటే ముందుగా బయలుదేరాలని, ఇంటి వద్ద నుంచి ప్రారంభమైనప్పటి నుండి భద్రత అవసరమని కొత్తగూడెం ఏరియా జి ఏం షాలేం రాజు సూచించారు. అతివేగంగా కూడా ప్రయాణించ వద్దన్నారు. అలాగే ప్రతి ఒక్క ఉద్యోగి పని స్థలాలలో అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన పనిని ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా చేయాలని తెలియజేశారు. చెడు వ్యసనాలతో వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకొని అనారోగ్యాలతో చనిపోతున్నారని , తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు వ్యాయామము తప్పక చేస్తూ ఉండాలని ప్రతి ఒక్క కార్మికుడు ఇంటి నుండి ఏ విధంగా అయితే క్షేమంగా విధులకు హాజరవుతున్నారో అదేవిధంగా ఇంటికి వెళ్లాలని తెలియజేస్తూ ఉత్పత్తితోపాటు రక్షణ కూడా ప్రతి ఉద్యోగికి అవసరమని, గుర్తుంచుకోవాలని ప్రమాదాన్ని గుర్తించి దాని నివారణకి తగు జాగ్రత్త వహించాలని జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు కోరారు

# రాసూరి శంకర్ మరణం కాంట్రాక్టు కార్మికులకు తీరని లోటు

## సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మధు



**కొత్తగూడెం ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:**సి–ంగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న క్రమంలో ఐక్య ఉద్యమాలకు సిఐటియు చేస్తున్న ఐక్య కార్యాచరణ కార్యక్రమాలలో రాసూరి శంకర్ యొక్క పాత్ర చెప్పుకోదగినదని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి మధు అన్నారు. శంకర్ అకాల మరణం పట్ల ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. రాసూరి శంకర్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొనారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్యా రమేష్ పాల్గొన్నారు.

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**చేగుంట ఏప్రిల్ 16 (నవభూమి):** మెదక్ జిల్లా చేగుంటలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేగుంట పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వంపై సిద్దిపేట్ జిల్లా తోగుట మండల్ తుక్కాపూర్ గ్రామంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఎంత డబ్బైనా ఇస్తాము, ఎమ్మెల్యేలను కోనమని చెప్పారని మాట్లాడడం జరిగిందని, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని..

# పార్ట్ టైం లెక్చరర్లకు యూజీసీ పే స్కేల్ అమలు చేయాలి

## ■ 17న చలో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు





**ఖమ్మం, నవభూమి, ఏప్రిల్ 15:**–యూనివర్సిటీల్లో రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో సమానంగా పని చేస్తున్న పార్ట్ లెక్చరర్లకు యూజీసీ పే స్కేల్ అమలు చేయాలని ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. అసోసియేషన్ పిలుపు మేరకు మంగళవారం స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల లో చేపట్టిన నిరసనలో పీజీ, బీపీఈడి కళాశాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూజీసీ గైడ్ లైన్స్ కు అనుగుణంగా రెగ్యులర్, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లలాగే పీహెచ్ డీ, నెట్, సెట్ అర్హత కలిగి డిపార్టమెంటల్ కమిటీ(డీసీ)ల ద్వారా డెమో, ఇంటర్వ్యూ ప్రాతిపదికన అపాయింట్ అయిన వాళ్లతో సమానంగా పాఠాలు చెప్తున్నప్పటికీ యూనివర్సిటీల్లో పార్ట్ టైం లెక్చరర్లపై వివక్ష కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలోనే సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో పనిచేసే రెగ్యులర్ ప్రొఫెసర్లు, కాంట్రాక్ట్ లెక్చరర్లంతా ఒకప్పుడు తమలాగే పార్ట్ టైం లెక్చరర్లుగా రిక్రూట్ అయ్యారన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లకు అవకాశమివ్వడం వల్లే వాళ్లంతా రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్నారన్నారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తమను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరించిందన్నారు. చాలీచాలని వేతనాలతో బతుకు భారంగా వెళ్లదీయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న తమకు పనికి తగిన వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని వాపోయారు. యూజీసీ నిబంధనల ప్రకారం యూజీసీ పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు పీహెచ్ డీ చేసి ఉండడం తప్పనిసరి కానీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు ఇచ్చే వెయిటేజీలో పీహెచ్ డీతో సమానంగా డిగ్రీ(యూజీ)కి మార్కులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. డిగ్రీకి మార్కులు తగ్గించి పీహెచ్ డీకి పెంచాలన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల రిక్రూట్ మెంట్ లో టీచింగ్ ఎక్స్ పీరియన్స్ ను పరిగణనలోకి తీసుకోవడం లేదని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లతోపాటు ప్రైవేట్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ డిగ్రీ, పీజీ కాలేజీల్లో పనిచేస్తున్న వారి సర్వీసును కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారన్నారు. వాళ్లతో సమానంగా అర్హత కలిగి, సమానంగా పాఠాలు చెప్తున్న తమను ఎందుకు లెక్కలోకి తీసుకోవడం లేదని వాపోయారు. పార్ట్ టైం టీచర్ల టీచింగ్ ఎక్స్ పీరియన్స్ కు కూడా వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, ఎయిడెడ్ డిగ్రీ, పీజీ కాలేజీల్లో తమ లాగే అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాలో పని చేస్తున్న లెక్చరర్ల సర్వీస్ ను ప్రతి రెండు, మూడేళ్లకోసారి యూనివర్సిటీలోని ఆయా డిపార్ట్ మెంట్ల హెడ్ లు, బీఓఎస్ చైర్ పర్స్ న్లు, రిజిస్ట్రార్ ర్యాటిఫై చేస్తున్నారన్నారు. కానీ ఇదే యూనివర్సిటీల్లో పీహెచ్ డీ, నెట్, సెట్ అర్హతతో పని చేస్తున్న మా సర్వీసుకు మాత్రం ర్యాటిఫికేషన్ చేయడం లేదు. దీంతో యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు తాము దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాత సర్వీసును పరిశీలించి కొత్త నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ నిరసనలో ఎ వీరన్న, డాక్టర్ ఎన్ రవిబాబు, రాజీవ్ రాజు, రమ, లక్ష్మీ హరిత, రాణి, డాక్టర్ పేరెల్లి కోటి, పి. మధు, డాక్టర్ ఎం శ్యాంబాబు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బడిబాట






**అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 15 నవభూమి:**–అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వచ్చే విద్యాసంవత్సరం విద్యార్థుల చేరికల పెంపుదలే లక్ష్యంగా ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత ఆధ్వర్యంలో పాఠశాల పరిసర గ్రామాలలో ఉన్న ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులను కలిసి కరపత్రాలను అందించి ఉపాధ్యాయులు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలలో గల సౌకర్యాలను విద్యార్థులకు వివరిస్తున్నారు. పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోధన, విశాలమైన తరగతి గదులు, గ్రంథాలయం, ప్రతి తరగతిలో విద్యార్థులకు బల్లలు, ఫ్యాన్స్, శుద్ధిచేసిన తాగునీరు, ట్రిబుల్ ఐటీలో ప్రవేశానికి పదో తరగతి విద్యార్థులకు తర్ఫీదు, నేషనల్ మెరిట్కం మీన్స్ స్కాలర్షిప్స్ కొరకు 8వ తరగతి విద్యార్థులకు శిక్షణ, ఉచితంగా ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, ఉంటాయని కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా కరపత్రాలు ముద్రించి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వ్చే విద్యాసంత్సరంలో ప్రయివేటు పాఠశాలల నుండి విద్యార్థులను ఆకర్షించేందుకు ప్రణాళికలు చేబడుతున్నరు. ఈ కార్యక్రమంలో కిషోర్, నర్సింహారావు, కట్టా శ్రీను, లక్ష్మయ్య తదితర ఉపాధ్యాయులు, నారంవారిగూడెం ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోడియం దినేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

## ■ ఆర్థిక సహాయం అందించిన ఎస్సై కిన్నెర రాజశేఖర్ బృందం



**ములకలపల్లి ఏప్రిల్ 15 నవభూమి:** ములకలపల్లి మండల పోలీస్ శాఖ బృందం స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ ఆధ్వర్యంలో ములకలపల్లి మండలం సీతారాంపురం పంచాయతీ ధర్మానగరం లోని పోడియం దినేష్ అనే వ్యక్తి బస్సు యాక్సిడెంట్ లో చనిపోగా వారి కుటుంబానికి వారి వంతు ఆర్థిక సహాయం 50 కేజీ లు బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి అంజం, గుర్రం కృష్ణమూర్తి, కుంజ రవి, భూక్య పత్తిలాల్, ప్రసాద్ గ్రామస్తులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హెూంగార్డు ఆఫీసర్‌కు సన్మానం



**ఖమ్మం, క్రైం, నవభూమి, ఏప్రిల్ 15 :**–ఉద్యోగ విరమణ పొందిన సత్తుపల్లి యూనిట్ హెూంగార్డు ఆఫీసర్ మిట్టపల్లి వాణి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా హెూంగార్డ్స్ యూనిట్ ఆఫీసర్ ఆర్ ఐ శ్రీ ఎం సురేష్, హెడ్ కానిస్టేబుల్ నవీన్ కుమార్, హెూం గార్డ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, జాతీయ ఉపాధ్యక్షులు ఇ వేంకటేశ్వర్లు, నీరజ, డి.రమేష్ డి.రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్తులు కాపాడుకోవాలి

**జి.ఎం సెక్యూరిటీ లక్ష్మీనారాయణ**



**కొత్తగూడెం ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** సింగరేణి ఆస్తులు కాపాడుకోవాలని సింగరేణి సెక్యూరిటీ జిఎం చందా లక్ష్మినారాయణ, అన్నీ ఏరియాల సెక్యూరిటీ అధికారులతో యస్ పిసి పరిపాలన పరమైన అంశాలు, దొంగతనాల నివారణ, ఎండాకాలంలో సెక్యూరిటీ సిబ్బందికి కావలసిన సదుపాయాలు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏరియాలలో స్క్రాప్ తీసివేత, మ్యాన్ పవర్, కోల్డ్ ట్రాన్స్పోర్ట్ ట్రక్స్ మూమెంట్, ఖాళీ స్థలాలు ఎస్టేట్ వారి అనుబంధంతో గుర్తించి వాటిని సివిల్ డిపార్ట్మెంట్ సహాయంతో ఫెన్సింగ్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయించి, లా అండ్ ఆర్డరు సమస్యలు ఎదురైతే పోలీసుల సహాయముతో పరిష్కరించుకొని కంపెనీ ఖాళీ స్థలాలను సెక్యూరిటీ సహాయంతో కాపాడుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జె. వేణుమాధవ్, ఎస్వో టూ జియం (సెక్యూరిటీ), కార్పోరేట్ ఏరియా సెక్యూరిటీ అధికారి, అన్ని ఏరియాల సెక్యూరిటీ అధికారులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురై వ్యవసాయ రికూలీ మృతి



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 15:** తీవ్రంగా వీస్తున్న ఎండలు, వడగాల్పులతో వడదెబ్బ గురై మహిళా వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం జీవంజిపల్లి గ్రామంలో జరిగింది. సాటి కూలీలు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జీవంజిపల్లి గ్రామంలో నివాసముంటున్న బాదం సుశీల (57) తోటి కూలీ లతో కలిసి మిర్చి తోటలో మిర్చి ఏరేందుకు కూలీ పనులకు వెళ్ళింది. మిర్చి తోటలో మిర్చి ఏరుతూ స్పృహ తప్పి పడిపోయింది. విషయం తెలుసుకున్న కూలీలు ఆసుపత్రికి తరలిస్తుండగానే మృతి చెందినట్లు వారు తెలిపారు. వడదెబ్బ గురై మృతి చెందిన మహిళా వ్యవసాయ కూలీ సుశీల కుటుంబానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి డిమాండ్ చేశారు.

# భూ భారతితో గ్రామాల్లో రెవిన్యూ సేవల పునరుద్ధరణ

■ **రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**





**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి :**–భూ భారతి ఏర్పాటుతో గ్రామాల్లో రెవిన్యూ సేవల పునరుద్ధరణ జరుగుతున్నధని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం రైతు వేదిక వద్ద భూభారతి పోర్టల్ ప్రారంభం కార్యక్రమాన్ని లైవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయం ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వంలో ధరణి వలన భూ వ్యవస్థ చిన్నాభిన్నమైందని దాన్ని ప్రక్షాళన పరిణామమే భూభారతి పోర్టల్ ఏర్పాటు అని అన్నారు. వ్యవస్థకు రూపకల్పన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు రుణపడి ఉంటారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి. శంభో శంకర్, ఏఏఓ లు వై.సత్యం ఎం.సుజాత, ఎన్. అనురిక, జి.నరేష్, సొసైటీ డైరెక్టర్ చౌగని పాపారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి మాలోతు నంద నాయక్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, గంధం నరసింహారావు, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, బండి అంబేద్కర్ కలకొండ నరసింహారావు, బ్రహ్మచారి, అజ్మీర రమేష్, బండి నాగరాజు, గోదాకృష్ణ, దేరంగుల చిట్టిబాబు పాల్గొన్నారు.

# కొర్రమీను పెంపకంతో లక్షల్లో లాభాలు

■ **కొర్రమీను పెంపకానికి మహిళలు ముందుకు రావాలి**

■ **ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం**

■ **కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** సిరులు పండించే కొర్రమీను చేపల పెంపకం ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు, వ్యవసాయ శాఖ ఏపీఎంలకు కొర్రమీను చేపల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ వ్యవసాయం అన్ని సమయాల్లో కలిసి వస్తుందని గ్యారంటీ లేదు.. ఎందుకంటే వర్షాలు ఎక్కువ పడిన ఇబ్బందే .. తక్కువ పడినా కూడా ఇబ్బందే.. ప్రకృతి సహకరిస్తేనే అధిక దిగుబడిని పొందగలరు. కానీ, అకాల వర్షాల కారణంగా పంట చేతికి అందకుండా పోతుంది. దీంతోపాటు ఇంట్లో ఉన్న మహిళలు మగవాళ్లు అందరూ, వ్యవసాయ కూలీలు నిరంతరం కష్టపడాల్సి వస్తుంది. కాబట్టి ఒక్కసారి పెట్టుబడితో నిరంతరం ఆదాయం వచ్చే చేపల పెంపకం పైన రైతులు దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఈ చేపల పెంపకంలో కొర్రమీను మాత్రమే ఎందుకు చెప్తున్నామంటే అది ఎటువంటి వాతావరణం అయినా తట్టుకుని బురదలో అయినా బతికే చేప కాబట్టి అని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం కొరకు ఎక్కువ ప్రదేశం కూడా అవసరం లేదని ఒక పావుగుంట ప్రదేశంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇంకో పావు కుంట ప్రదేశంలో ఫామ్ పౌండ్ నిర్మాణం, సుమారు మూడు లక్షల యాభై వేల రూపాయలతో చేపల పెంపకానికి అవసరమైన అన్ని వాటర్ ట్యాంక్, దానా వంటివి తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో చేప పిల్ల ఖరీదు 15 రూపాయలు కాగా 1000 చేపల పిల్లల పెంపకం చేపట్టి అందులో 100 చేప పిల్లలు చనిపోయిన 900 చేప పిల్లలు మీ చేతికి వస్తే కిలో సుమారు 300 రూపాయలకు అమ్మిన 2,70,000 రూపాయలు కేవలం 7 నెలల్లో చేతికి వస్తుందని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం యూనిట్ స్థాపన కొరకు బ్యాంకుల ద్వారా పీఎం ఈ జిపి పథకం ద్వారా 35 శాతం సబ్సిడీ వస్తుందని,చేపల పెంపకానికి కావలసిన ఫామ్ పౌండ్ నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కొర్రమీను చేపల పెంపకం ద్వారా కేవలం రెండు సంవత్సరాల లోనే పెట్టుబడి వాపసు వస్తుందని లక్షల్లో ఆదాయం చేకూరుతుందని మరి ఇతర పంటల్లోనూ ఇంత ఆదాయం రాదని అందువలన జిల్లాలోని రైతులు మహిళా సమాఖ్య సభ్యులు అధిక సంఖ్యలో కొర్రమీను చేపల పెంపకం చేపట్టాలని సూచించారు.కొర్రమీను చేపల పెంపకంలో నాణ్యమైన దానా వాడాలని,రోజుకు ఐదుసార్లు చేపలకి దాన వేయాలని ఆయన సూచించారు.ఈ దాన అనేది ఆటోమెటిక్ గా సరఫరా అయ్యే విధంగా ప్రయోగాలను శాస్త్రవేత్తలతో కలిసి నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.చేప పిల్లల్ని వాటర్ ట్యాంకర్ లో నాలుగు నెలలు పెంచిన తర్వాత వాటిని నీటి కుంటలో మట్టి,విశాలమైన ప్రదేశంలో పెంచడం ద్వారా పెద్ద పరిమాణంలో తయారవుతాయని తెలిపారు. వాటర్ ట్యాంక్ ఇళ్లలో నీటిని కూరగాయల సాగుచేయవచ్చని తెలిపారు. ఈ విధంగా రైతులు సాగు చేస్తే ప్రపంచం లో అతి పెద్ద మహమ్మారి వచ్చిన కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది పడరు. సాఫ్ట్ వెర్ ఉద్యోగస్థులకు దీటుగా వ్యవసాయం లో లాభాలను పొందవచన్నారు. జిల్లాలోని రైతులు మహిళా సమైక్య సభ్యులు ముందడుగు వేసి కొర్రమీను చేపల పెంపకం చేపట్టి రాష్ట్రానికి చేపల పెంపకంలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఆక్వా కనెట్స్ సమస్త వారు కొర్రమీను చేపల పెంపకం, మార్కెటింగ్, చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై రైతులకు, మహిళలకు పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన, సందేహాల నివృత్తి చేపట్టారు. అనంతరం జిల్లాలో ప్రయోగాత్మకంగా అశ్వాపురం మరియు సుజాతనగర్ లో స్థాపించి కొర్రమీను చేపల పెంపకం లో విజయం సాధించిన రైతులు దుర్గాప్రసాద్, జంపన్న వారు చేపడుతున్న చేపల పెంపకం లో వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య,మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ ఖాన్,ఆక్వా కనెట్స్ సంస్థ ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు, ఏపిఎంలు సుమారు 400 మంది పాల్గొన్నారు.

## సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల: కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో త్రాగు నీటికి సరఫరాకు ఇబ్బంది లేకుండా సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల. రానున్న రోజుల్లో జిల్లా వాసులకు త్రాగు నీటికి ఇబ్బంది రాకుండా ఉండేందుకు నిరంతర పర్యవేక్షణ తో మిషన్ భగీరథ, ఇరిగేషన్ అధికారుల సమన్వయతో మంగళవారం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి అధికారులు 300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని, ఏప్రిల్, మే నెలలో త్రాగు నీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా నీటిని విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పంటలు నష్టపోయిన రైతులపై ప్రభుత్వం నిర్లక్ష్యం: బిజెపి



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 15 :-** అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వ యంత్రాంగము మరియు వ్యవసాయ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.ఎర్రుపాలెం మండల పర్యటనలో భాగంగా సహచర బిజెపి నాయకులతో కలిసి భీమవరంలో ఇటీవల ఆకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా పంటనష్టపోయివారంరోజులు గడుస్తున్నా ఏ ఒక్క వ్యవసాయఅధికారి కనీసం నష్టం నమోదు చేసేందుకు తమవైపురాలేదని రైతులుశ్రీధర్ రెడ్డి దృష్టికితీసుకువచ్చా రు.వెంటనే శ్రీధర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారితో ఫోన్లో మాట్లాడారు.రైతులు పంటలునష్టపోయి ఉంటేవ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల శ్రీధర్ రెడ్డి తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన మంత్రి పంటల బీమా యోజన అమలు కాకపోవడం వలన రైతులను ఆదుకునే అవకాశం లేకుండా పోయిందని విచారం వ్యక్తంచేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి పంటల భీమాయోజన పథకాన్ని దేశమంతా అమలు చేస్తుంటే తెలంగాణ లో నాడు కెసిఆర్ నేడు రేవంత్ ఇద్దర పంటల బీమాయోజన అమలు చేయ కుండా రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు.నష్ట పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.శాసన సభ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు కర్రుకాల్చి వాత పేడతారని శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం బిజెపి పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు,మాజీజిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాలరెడ్డి,మండల అధ్యక్షుడునూతక్కి నరసింహారావు,జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, గరికపాటి పురుషోత్తం,రానాప్రతాప్, నాయిని ప్రసన్న,జంగా నర్సిరెడ్డి,కత్తి రవి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,కొమ్మినేని కృష్ణారావు, మందా సరస్వతి,పిల్లలమర్రి వెంకట్,, డికొండ శ్యామ్,పాపట్ల రమేష్,కొండా గోపి, తాళ్లూరి సురేష్,అల్లిక శ్రీకాంత్,గుండా చంద్రశేఖర్ రెడ్డి,శివరాజు,సుమంత్, మార్పకట్ల స్వర్ణకర్,సుబ్రహ్మణ్యం,కుంచం కృష్ణారావు,తదితర జిల్లా మండల నాయుకులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు...సిపిఎం



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 15**: సిపిఎం పార్టీరాష్ట్ర కమిటీసభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతి ప్రజాఉద్యమాలకు,సిపిఎం పార్టీకి తీరనిలోటుని జిల్లాకమిటీ సభ్యులుదివ్వెల వీరయ్య అన్నారు.మండలకేంద్రంలోని రామిశెట్టిపుల్లయ్య భవనంలో మంగళ వారం మండలకమిటీ ఆధ్వర్యంలో ఎర్ర శ్రీకాంత్ సంతాపసభనుమండలకార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అధ్యక్షతన నిర్వ హించారు.ఎర్ర శ్రీకాంత్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఎర్ర శ్రీకాంత్ మరణించడం చాలా బాధాకరమని ఆయన జీవితం పార్టీకి అంకితం చేసి చివరిశ్వాస వరకు ఎర్రజెండా నీడనే ఉన్నారని అలాంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి తీరనిలోటని పార్టీ అభివృద్ధి కొరకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండలకమిటీ సభ్యులుగా మాసు జోగయ్య, దూదిగం బసవయ్య, షేక్ నాగుల మీరా ,సుబ్బారెడ్డి, మహేష్, నాగేష్ , పాల్గొన్నారు

# మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 15:** మద్యానికి బానిసై, మద్యం తాగాడాని డబ్బులు ఇవ్వమని కుటుంబ సభ్యులకు అడుగగా నిరాకరించడం తో మనస్థాపంతో ఎలుక మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గార్ల మండలం పెద్ద కిష్టాపురం గ్రామంలో మంగళవారం జరిగింది. గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాష కథనం ప్రకారం కర్ణ కంటి మధు (37) ప్రతి నిత్యం మద్యం మత్తులో తూలుతూ కుటుంబ పోషణ పట్టించుకోకుండా ఉండే వాడు. సోమవారం మద్యం సేవించేందుకు కుటుంబ సభ్యులను డబ్బులు అడిగాడు. అందుకు వారు నిరాకరించడం తో పాటు చివాట్లు పెట్టారు. దీంతో మనస్థాపానికి గురైన మధు ఇంట్లో నిల్వ ఉంచిన ఎలుక మందు సేవించి వాంతులు చేసుకుంటూ స్పృహ కోల్పోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ ఐ తెలిపారు. మృతుడు మధు భార్య పార్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

# రామక్రిష్ణాపురంలో గాలివానకి నేలమట్టం అయిన ఇల్లు

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 15 నవభూమి:** మండలంలో ఎటు చూసినా విధ్వంసం చేస్తున్న గాలి వానలు మర్రిగూడెం పంచాయితీ పరిధిలో ఉన్న రామక్రిష్ణాపురం లో జుబ్బురు రాంబాబు, తల్లి, అమ్మమ్మ వాళ్ళ ఉంటున్న రేకుల షెడ్డు, ఇల్లు మొత్తం నేల మట్టం అయింది. అధికారులు స్పందించి మాకు ప్రభుత్వ తరుపున సహకారంతో ఇందిరమ్మ ఇళ్లు అందించాలని పేర్కొన్నారు

# రాసూరి శంకర్ మృతి పట్ల జలగం సంతాపం



**కొత్తగూడెం ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** రాసూరి శంకర్ మరణంపై కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు.

# దళితరత్న అవార్డు అందుకున్న దేవరకొండ కిరణ్





**జూలురుపాడు, ఏప్రిల్ 15 (నవభూమి ప్రతినిధి)** పూవ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్టు విద్యార్థి గా ఉంటూనే సమస్యల పరిష్కారం కోసం పోరాడి విద్యార్థి నాయకునిగా గుర్తింపు పొందారు. అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొని అనేక ఉద్యమాలలో పాల్గొని తనవంతు కృషి కొనసాగించారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రజా జీవితంలో ప్రవేశించి వెంగన్న పాలెం ఉప సర్పంచ్ గా విజయం సాధించి గ్రామానికి సేవలందించారు. ఉమ్మడి జిల్లా ఉప సర్పంచ్ ల సంఘానికి అధ్యక్షుని గా పని చేశారు.అనంతరం మాదిగ హక్కుల దండోరా జిల్లా నాయకత్వ భాధ్యతలు స్వీకరించి దళిత సమస్యల పై పోరు సల్పిన ఉన్నత విద్యావంతుడు నేడు దళితరత్న అవార్డు అందుకొని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఆయనే మండల పరిధిలోని వెంగన్న పాలెం గ్రామానికి చెందిన దేవర కొండ కిరణ్.దళితులకు ఆయన అందించిన సేవలను గుర్తించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి లో జయంతి ఉత్సవాల కమిటీ దళిత రత్న అవార్డులను ప్రధానం చేసింది.దానిలో



బాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ కమిటీ కన్వీనర్ చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందుకున్నారు. దేవరకొండ కిరణ్ మాట్లాడుతూ నాకు అవార్డు రావడానికి సహకరించిన ఉత్సవ కమిటీ సలహాదారు జెన్ను కనకరాజు,డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డుతో దళితుల అభివృద్ది కోసం తన బాధ్యత పెరిగిందన్నారు. సమాచారం తెలుసుకున్న సహచర ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు ఏర్పాటు చేసిన అభినందన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరై అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి దుద్దుకూరు మధుసూదన రావు,వేపూరి నరసింహా రావు,దెబ్బెందుల సాయి కుమార్,నేలాల వెంకటమ్మ, కాకటి నగేష్,దేవర కొండ రమేష్ తది తరులు పాల్గొన్నారు

# రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు








**రుద్రంపూర్ ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:**బాబాసాహెబ్ డాక్టర్. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, వాకపల్లి కృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం లెవల్ లో రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. దీనిలో సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సీనియర్, జూనియర్ విభాగాలలో 35 మందిని ఎంపిక చేసి బహుమతులను, ప్రశంస పత్రాలను, మొక్కలను అందించారు. రుద్రంపూర్ సెంట్ జోసఫ్ హైస్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సింగరేణి రిటైర్డ్ జిఎం సెనగ వెంకటేశ్వర్లు, ఏ జి ఎం గోనె శ్రీకాంత్, రైల్వే డిప్యూటీ స్టేషన్ మాస్టర్ ఎం శాంతి కుమార్, సెయింట్ జోసెఫ్ పాఠశాల హెడ్మాస్టర్ రాజశేఖర్ రెడ్డి, కమలారాణి, సుగుణరావు, తుంపురు శివ ల చేతుల మీదుగా, పోటీలో గెలుపొందిన వారికి రాజ్యాంగం ప్రతిని, ఒక మొక్కను, ప్రశంస పత్రాన్ని బహుమతులుగా అందించారు. సీనియర్ జూనియర్ విభాగాల్లో బహుమతులు గెలిచిన వారిలో వాక పల్లె రూత్, డి. నివేదిత, జి నవ్య శ్రీ, వాకపల్లి సామ్యూల్, చిన్మయి, ఆయాన్ అంకుర్ ఖాన్ లు ఉన్నారు

## కిషన్‌రెడ్డిని కలిసిన రాష్ట్ర ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి



**ఏర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 15 :** శాతవాహన ఎక్స్‌ప్రెస్ ఎర్రుపాలెంలో ఆపే తేదీని నిర్ణయించవలసిందిగా ప్రయాణి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి హనుమంతరావుమంగళవారంకేంద్రమంత్రి జి కిషన్ రెడ్డిని హైదరాబాదులో కలిసి విజ్ఞప్తి చేశారు.అదే విధంగా మధిరలో చార్మినార్, నవజీవన్ఎక్స్ ప్రెస్ లను నిల పాలని కోరారు.రెండు తెలుగురాష్ట్రాలకు కేంద్రంగా ఉన్న మధిరలో ప్రయాణికులకు, పాదచారుల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నందున పాత గేట్ స్థానంలో అండర్ పాస్ ను నిర్మించాలని మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.శరవేగం గా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం ప్రాంత ప్రజల ప్రయాణ అవసరాల నిమిత్తం విశాఖపట్నం –ముంబై మధ్య నడిచే ఎల్టీటీఈ ఎక్స్ప్రెస్ ను ఖమ్మంలో ఆపాలని అభ్యర్థించారు.మూడవ రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఖమ్మం రైల్వే స్టేషన్ డౌన్ ప్లాట్ఫాం(మామిళ్లగూడెం వైపు)ప్రయాణీకుల సౌకర్యార్థం ఎగ్జిట్ గేట్ నునిర్మించాలనివినతి పత్రం అందించారు.ఈ రైళ్లు ఆగటం వలన రెండు తెలుగు రాష్ట్రాల రైలు ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని,ఖమ్మం,మధిర, ఎర్రుపాలెం ప్రాంతాల ప్రయాణికుల చిర కాల కోరికలు తీర్చేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు హనుమంతరావు తెలిపారు.

## కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి: శ్రీధర్ రెడ్డి



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 15 :** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి నాయకులు, కార్యకర్తలుప్రజలకు వివరించాలని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,ఖమ్మంపార్లమెంట్ అభ్యర్థి తాంద్ర వినోదరావు అన్నారు.గావ్ చలో–బస్తి చలో కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం, రేమిడిచర్ల గ్రామాలలోమండలఅధ్యక్షులు నూతక్కి నరసింహారావు ఆధ్వర్యంలో శ్రీధర్ రెడ్డి,తాంద్ర వినోదరావులు భారతీ య జనతాపార్టీ జెండా ఆవిష్కరించారు. ఎర్రుపాలెం,రేమిడిచర్ల గ్రామాలలో జరిగిన గావ్ చలో–బస్తిచలో కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తునపాల్గొనివారికిస్వాగతం పలికా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వంమే అని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి,సంక్షేమ%శీ% రెండు కళ్ళుగా పని చేసే నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా యని అన్నారు.

రాష్ట్రంలోఅమలు జరుగు తున్న కేంద్ర ప్రభుత్వసంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపర్చాలని కార్యాలర్తలకు పిలుపు నిచ్చారు.జమలాపురం వద్ద గ్రీనిఫిల్డ్ హైవే ఎగ్జిట్ రోడ్ మార్గాలు ఇంకా అనేక కార్యక్రమలు కేంద్ర ప్రభుత్వంద్వారా అమలు అవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లాఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి,గరిక పాటి పురుషోత్తం,లక్కీరెడ్డి కృష్ణ రెడ్డి,కత్తి రవి,కొమ్మినేని కృష్ణారావు,జంగా నర్సిరెడ్డి, నాయిని ప్రసన్న,గరికపాటి రానప్రతాప్, తదితరనాయకులు పాల్గొన్నారు

# తునికాకు సేకరణ పనులు వెంటనే ప్రారంభించాలి

- 50 తునికాకుల కట్టకు 5 రూపాయలు ధర చెల్లించాలి
- కల్లాల పనులకు అదనంగా 25 శాతం పెంచి ఇవ్వాలి
- సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ డిమాండ్



**ములకలపల్లి ఏప్రిల్ 15 నవభూమి:** జిల్లాలో అటవీ ప్రాంతాల అంతటా తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని, 50 తునికాకుల కట్టకు ఐదు రూపాయలు ధర చెల్లించాలని, గత పెండింగ్లో ఉన్న బోనస్ లను వెంటనే కార్మికులకు ఇవ్వాలని, తునికాకు కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని,కల్లాల్లో మంచినీరు, వైద్య సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో జరిగే ఇతర పనులకు గతం మీద 25 శాతం అదనంగా రేట్లు పెంచి ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి,ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దానికి అనుబంధంగా గోదాములు నిర్మించాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయ అధికారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్, అఖిలభారత ఐక్య రైతు సంఘ జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘ డివిజన్ కార్యదర్శి పొతుగంటి లక్ష్మణ్ మాట్లాడుతూ సంవత్సరం వేసవి కాలంలో రాష్ట్రంలో జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని దొరకని వేసవి సమయంలో తునికాకు సేకరణ పనులను చేపట్టడం ద్వారా ఆదివాసీలు ఇతర పేదలు ఆరు లక్షల మందికి ఉపాధిని కల్పించడానికి మంచి అవకాశం ఉన్నదని తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో సహజమైన అటవీ ఆదాయ వనరు దీనికోసం ప్రభుత్వానికి ప్రత్యేకంగా పెట్టుబడి అవసరం ఉండదు ఇలాంటి సహజమైన ఆర్థిక వనరైనటువంటి తునికాకుని ప్రభుత్వం తునికాకు యూనిట్లను వేలం పాటల ద్వారా గాని ప్రభుత్వం నిర్వహించడం ద్వారా గాని మోడెం నరికించే పనులు సకాలంలో చేపడితే ఉత్పత్తి విస్తృతంగా వస్తుంది,ఆకు వేపుగా పెరుగుతుంది ఈ విధంగా ఉత్పత్తి అయిన ఆకును సకాలంలో సేకరించుటకు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలకు చేతినిండా పని లబిస్తుంది ఆదాయం వస్తుంది కానీ ప్రజా ప్రభుత్వాలుగా చెప్పుకునే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కృషి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి ఈ పని చేయటం భారమైనది కాదు ఈ పనులు చేపట్టడం ద్వారా ఏజెన్సీలో లక్షలాదిమందికి ఉపాధి లభించడమే కాకుండా బయట ప్రాంతాల్లో ఉన్న బీడీ వర్కర్స్ ఏడు లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు.తునికాకు పై వచ్చే లాభాలను ఆకు సేకరణ కార్మికులకు బోనస్ గా చెల్లిస్తామని గత ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో ప్రకటించింది కానీ అమలు మాత్రం సరిగ్గా జరగటం లేదు బాగా నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఇదుకు అనేక కొర్రీలు పెడుతున్నాయని విమర్శించారు. ఇవి ఆచరణకు సాధ్యం కానిది కూడా కాదు బోనస్ లు ఇస్తామని నిర్ణయించి బోనస్ ను సంవత్సరాల తరబడి ఆకు సేకరణ కార్మికులకు నాలుగు సంవత్సరాలుగా 18 కోట్ల రూపాయలు ఇవ్వకుండా తెలంగాణ ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. వాస్తవానికి తునికాకు సేకరణ గతం కంటే చాలా కష్టమైన పనిగా మారింది పలు కారణాలతో ఆకు సరిగా లభించడం లేదు కొన్ని సమయాల్లో జంతు దాడులు, వడదెబ్బకు గురై చనిపోతున్నారు. ఇలాంటివారి యెడల ప్రభుత్వం శ్రద్ధ పెట్టి రక్షణ చర్యలు చేపట్టాలని, బీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 14 జిల్లాలలో 196 తునికాకు యూనిట్లు ఉన్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 29 యూనిట్లు నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది కానీ తునికాకు సీజన్ సక్రమంగా నడుపుటకు వేగవంతంగా చర్యలు చేపట్టడంలో కార్మికులకు ఆసక్తి కలిగించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కోర్సా రామకృష్ణ, మండల నాయకులు నకిరికంటి నాగేశ్వరరావు ఎర్ర గొర్ల రామారావు, రాయబారపు వెంకటేశ్వర్లు, కీసరి బాబురావు గోపాలరావు వెలకం కన్నయ్య, కనితి వెంకటేశ్వర్లు సున్నం రాజులు సున్నం వీరస్వామి, సాయం ముత్తయ్య, కోండ్రుం శ్రీను, యుకె నారాయణ, కనితి నగేష్, వీరస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కామధేనువు అవార్డు అందుకున్న డాక్టర్ మద్దిశెట్టి

- ప్రశంసించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ తనయ వెన్నెల



**జూలురుపాడు,ఏప్రిల్ 15 (నవభూమి ప్రతినిధి)** ఆయనకు వచ్చిన అవార్డులు లెక్కకు మిక్కిలి స్వర్ణ కంకణాలు,బంగారు నందులు,తామ్ర పత్రాలు,బుద్ధ పౌర్ణమి,అంబేద్కర్ అవార్డ్, స్ఫూర్తి ప్రదాత,విద్యా రత్నా,ఉత్తమ దంపతులు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం.వీటి సరసన మరొకటి జతచేరింది. అదే బంగారు కామధేనువు జ్ఞాపిక అందుకున్నవారు మనందరికీ సుపరిచితులు ఆయనే మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు మండల విద్యాధికారి డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు. తాజాగా ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్,విజన్ నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వారి ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మానసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రజా యుద్ధ నౌక, కళాకారుడు దివంగత గద్దర్ కుమార్తె రాష్ట్ర ప్రభుత్వ సాంకృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు.బంగారు కామధేనువు జ్ఞాపిక ప్రశంసాపత్రం అందజేసి దుశ్శాలువతో సత్కరించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా రంగంలో క్రమ శిక్షణ తో అనేక మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన



మద్దిశెట్టి సేవలను కొనియాడారు.వారి ప్రతిభను గుర్తించి సత్కరిస్తున్న ఫౌండేషన్ వారిని అభినందించారు. ఇటువంటి ఉన్నత విద్యావంతులు సమాజానికి మార్గదర్శకులని అభిప్రాయ పడ్డారు.భవిష్యత్తులో డాక్టర్ మద్దిశెట్టి ఆయురారోగ్యాలతో వర్ధిల్లి మరింతగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో జీ సి యస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వి ఆర్ శ్రీనివాస్ రాజు,బండ ప్రకాష్ శాసనసభ్యులు, ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ,తెలంగాణ ఫిలిం క్లబ్ చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్,సినీ నిర్మాత, నటులు రామిశెట్టి తిరుపతిరావు,ప్రముఖ వ్యాఖ్యాత శ్రీధర్ ఆచార్య, మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి పాల్గొన్నారు



## ఐత సంపత్‌కు దళిత రత్న అవార్డు



**రాయపర్తి ఏప్రిల్ 15 (నవభూమి ):** రాయపర్తి మండలం కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది సామజిక కార్యకర్త ఐత సంపత్ దళిత రత్న అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా గత కొన్ని ఏళ్ళ నుంచి దళిత బడుగు బలహీన వర్గాలకు మానవ దృక్పథంతో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి దళిత రత్న అవార్డు కు తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ఈ దళిత రత్న అవార్డును అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాయపర్తి మండల ప్రజలు ఐత సంపత్ ను అభినందించడం జరిగింది

## కల్వరాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన పర్యటకశాఖ అధికారి కల్వరాల నరసింహ



**వీపనగండ్ల ఏప్రిల్ 16 నవభూమి-** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన బండారు చెన్నమ్మ కు సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి చెక్కును మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ 60,000 రూపాయల విలువైన చెక్కును మంజూరు చేయించారు. బాధిత కుటుంబాలకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం బండారు చెన్నమ్మ కు మరియు వారి కుటుంబ సభ్యులకు 60,000 రూపాయల సీఎం సహాయనిది చెక్కును కల్వరాల నరసింహ అందజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు బాధిత కుటుంబాలు సభ్యులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లలు ఈతకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి: ఎస్సై కే. రాణి




**వీపనగండ్ల ఏప్రిల్ 16 నవభూమి -** వీపనగండ్ల మండలం పరిధిలో ఆయా గ్రామంలో వేసవి సెలవుల్లో పిల్లలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై రాణి తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,,గత నెల ఉమ్మడి పాలమూరులో 6 మంది పిల్లలు ఈతకు వెళ్లి చనిపోవడం జరిగింది, తల్లిదండ్రులు గమనించాలి అలాగే సెలవులు ఉండటంతో స్కూల్ పిల్లలు మరియు కాలేజీ పిల్లలు ఈత రాకుండా గాని చెరువులు కుంటలు బావులు కాలువల్లకి వెళ్లి నీటిలో మునిగిపోయి జరగరానివి జరుగుతున్నాయని అన్నారు. అలాగే ఈతకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మరియు పెద్దలు వెంట ఉండవలసిందిగా వీలైతే తల్లిదండ్రులు వెంట ఉండి పిల్లలను ఈతకు తీసుకువెళ్లాలని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. అలాగే లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా చూసుకోవాలి తల్లిదండ్రులకు ఎస్సైకె. రాణి సూచించారు.

# కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో శవ జాగారం

**కొత్తగూడెం ఏప్రిల్ 15 నవభూమి ప్రతినిధి:** చదవక ముందు కాకరకాయ, చదువుకున్న తరువాత కీకర కాయ అన్నట్టు, కొత్తగూడెం ఏరియా ఆసుపత్రి గా ఉండగా జరిగే పోస్ట్ మార్ట్రమ్ లు వైద్య కళాశాల అస్పత్రి అయ్యాక ఇబ్బందులు ఏర్పడ్డాయి. బొగ్గుగని కార్మిక సంఘం నేత సోమవారం రాసూరి శంకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి పోస్టుమార్ట్రమ్ కోసం మంగళవారం ఆసుపత్రి వద్ద ధర్నా చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. గతం ఎం బి బి ఎస్ డాక్టర్ లు పోస్ట్ మార్ట్రమే చేసేవాళ్ళు. మెడికల్ కాలేజీ వచ్చాకా గత సెప్టెంబర్ వరకు సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ చేసేవాళ్ళు లేదా ఫోరెన్సిక్ డాక్టర్స్ చేసేవాళ్ళు. ప్రస్తుతం సీనియర్ రెసిడెంట్స్ లేదా ఫోరెన్సిక్ డాక్టర్స్ ఇక్కడ ఆసుపత్రి లో లేరు. ఒక డాక్టర్ ను కాంట్రాక్టు పద్ధతిలో నియమించగా ఆమె మహబూబాబాద్ నుండి రాకపోకలు కొనసాగిస్తున్నారు. మంగళవారం ఆమె బాగా ఆలస్యంగా విధులకు వచ్చారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్ ను సంప్రదించగా పోస్ట్ మార్ట్రమ్ చేసే వైద్యురాలికి అప్పుడప్పుడు కోర్ట్ లో ఎవిడెన్స్



ఉంటుందన్నారు. ప్రస్తుతం ఆమె మహబూబాబాద్ నుండి వచ్చి వెళుతున్నారన్నారు. వైద్య కళాశాలలో మరో డాక్టర్ ఉన్నారని ఆయన కూడా ఈ రోజు కాన్ఫరెన్స్ కు వెళ్లారని అన్నారు. ఫోరెన్సిక్ డాక్టర్ పోస్ట్ మార్ట్రమ్ చేయాలనీ అన్నారు

## రవీంద్ర భారతిలో మహనీయుల జయంతి ఉత్సవాలలో, దళిత రత్న అవార్డు అందుకున్న, తెలంగాణ దండోరా రాష్ట్ర కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్

■ అవార్డుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: మీసాల ఎల్లేష్



**వీపనగండ్ల ఏప్రిల్ 16 నవభూమి-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ షెడ్యూల్ కులాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 2025 సం: రము, మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా, మీసాల ఎల్లేష్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రవీంద్రభారతిలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, దళిత జాతి కోసం కృషి చేస్తున్న వారికి దళిత రత్న అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు అందుకున్న మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ,,, తనకు దళిత రత్న అవార్డు రావడంపై తనపై మరింత బాధ్యత పెరిగిందని, దళిత జాతిని చైతన్యం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేస్తానని అన్నారు. గత 15 సంవత్సరాలుగా గురుకులాలలో నాణ్యమైన విద్య, దళితుల పరంపోగు, ఇనాం భూములకు శాశ్వత పట్టాలు, అంటరానితనం, కులవివక్షత నిర్మూలనకై, 2009 విద్య హక్కు చట్టం అమలుకై, ఎస్సీ లో ఉండే 59





కులాలకు జనాభా దమాష ప్రకారం ఎవరి వాటా వారికి రావాలని, దళిత సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమం, ఎం.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడి నుండి, తెలంగాణ దండోరా రాష్ట్ర కోఆర్డినేటర్ గా నేటి వరకు దళిత జాతినీ చైతన్యం చేయడంలో, ఎన్నో కార్యక్రమాలు ఉద్యమాలు చేశామని చెప్పారు. మరి అదే విధంగా తెలంగాణ దండోరా సంఘంలో మీసాల రామన్న నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేస్తున్న తనతో పాటు మరో 6 మందికి దళిత రత్న అవార్డులు రావడం జరిగిందాని తెలిపారు. దళిత రత్న అవార్డులకు ఎంపిక చేసి, తమాకు అవార్డు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, మహనీయుల జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, చెరుకు రామచందర్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న, తనకు సహకరించిన దళిత సంఘాల నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# పట్టణ ప్రజల దశాబ్ద కళ నెరవేరిన వేళ..!

■ క్యాతనపల్లి రైల్వే వంతెనను ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే



**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణ ప్రజల క్యాతనపల్లి రైల్వే వంతెన దశాబ్ద కళ నెరవేరింది.మంగళవారం క్యాతనపల్లి రైల్వే వంతెనను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు రైల్వే వంతెన సమస్య ప్రధాన



అంశంగా ఉండేదని అన్నారు. ఎమ్మెల్యే గా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో వంతెన పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చారని అన్నారు.అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకటస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే రైల్వే వంతెనను ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పట్టికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని అన్నారు. వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం,వంతెనను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.